# కేంద్రాలలో కాంటాలు శర వేగంగా చేపట్టాలి : కలెక్టర్ ముజమ్మిలాఖాన్



4 లో

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 11 | ఏప్రిల్, 2025 | పేజీలు 7

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం**

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయ పాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు.

7 లో



# రైతులు నేరుగా మామిడి కాయలు అమ్ముకునేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మధ్యవర్తులు, దళారులకు వ్యాపార ప్రాంగణంలో అవకాశం ఇవ్వకూడదు**

**అర్గానిక్ మామిడి కాయలు అమ్మే రైతులకు, కొనుగోలుదారుడికి లాభం వచ్చే విధంగా చర్యలు**

**మామిడి సీజన్ రోట ప్రాగణంలో మార్కెట్ మార్కెట్ ఏర్పాటు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



6 లో

# సేంద్రియ సాగు ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సేంద్రీయ పద్దతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మనకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక గ్రాండ్ గాయత్రి హెూటల్ లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలు, అమ్మకందారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో కూడా లాభదాయక వ్యవసాయం నడవడం లేదని, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, యూరోప్ లాంటి దేశాలలో కూడా ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం వరకు ఉంటేనే వ్యవసాయం చేయగలుగుతున్నారని, నేటికీ వారి ఆహారం కూడా చాలా వరకు మన దేశం నుంచి వెళుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార

-మిగతా 3లో

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వారంలోగా రైతులకు మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు**

**మామిడి పండ్ల కొనుగోలుదారుల, అమ్మకందార్ల సమావేశంలో కలెక్టర్**




3 లో

# డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత**



# బీఆర్‌యస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**ఆరు గ్యారెంటీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది**

**కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు**

**రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బోనకల్ మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తనభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు. బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. గురువారం నాడు బొనకల్ మండల పార్టీ ఆద్వర్యం లో రావినూతల గ్రామంలో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతూ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయిందని ఆయన పేర్కొన్నారు. హస్తం పాలనలో చితికి పోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు బరోసా విషయం లో మాయ మాటలు చెపుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బీ.ఆర్.యస్ పార్టీ రజతోత్సవ సభలో మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ కొండ, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, రావినూతల మాజీ సర్పంచ్ ఉపేంద్ర మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రపంచం.. వెరైటీ థీమ్స్

## ఇండోర్ ఏసి, అవుట్ డోర్ ప్రత్యేకత



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మంలో తొలి సారిగా హైదరాబాద్ కు ధీటుగా కొత్త బస్టాండ్ కి అతి చేరువలో ఖమ్మం రాపర్తి నగర్ లోని వివేకానంద కాలనీ - 3 లో భారీ సువిశాల స్థలంలో " కుట్టిస్ బేబీ" బిగ్గెస్ట్ ఇండోర్ అండ్ అవుట్ డోర్ స్టూడియో ఏర్పాటు చేశారు. బేబీ షూట్స్ తో పాటు మెటర్నిటీ షూట్, మంగళ స్నానాలు , సంగీత్ ఈవెంట్స్, కిట్టి పార్టీస్ లాంటి వాటితో పాటు బర్త్ డే వేడుకలు వంటి అనేక శుభకార్యాలను 100 మందితో ఈజీగా చేసుకునే విధంగా అన్ని హంగులు సౌకర్యాలతో అత్యాధునికగా ఇక్కడ తీర్చిదిద్దారు. గురువారం ఈ స్టూడియో ను ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కోర్టు, పోలీస్ స్టేషన్, సంగీతం , అంత రిక్షం, వైద్య విభాగం, పల్లె వాతావరణం తదితర థీమ్స్ తో ఇండోర్ ఏసి స్టూడియో ఏర్పాటు చేశారు. అవుట్ డోర్ కూడా ప్రత్యేక ఆకర్షణ గా ఉంది. కిడ్స్, న్యూ బోర్న్ బేబీస్ షూట్ కోసం అందంగా తీర్చిదిద్దారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ నీరజ మాట్లాడుతూ... ఖమ్మంలో పిల్లల ఫోటో షూట్ కోసం ఇంత మంచి ఆహ్లాద వాతావరణంలో ఏర్పాటు చేసిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుస్సేన్ ఖాన్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటి నుండి చిన్న పిల్లల ఫోటో షూట్ కోసం హైదరాబాద్ ఇతర పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మంలోనే ఇంత పెద్ద ఎత్తున రూ .లక్షల వ్యయంతో ఏర్పాటు చేయటం మన ఖమ్మం నగరానికి తలమానికమన్నారు. కార్యక్రమంలో 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో : ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో వినూత్నమైన ప్రయోగాలతో తనదైన స్టైల్ తో ఫోటోగ్రఫీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఎస్ ఎఫ్ ఎస్ ఖాన్ గా సుపరిచితమైన మీ, మన హుస్సేన్ ఖాన్. ఆల్రెడీ పెద్దపెద్ద వెడ్డింగ్స్, ఈవెంట్స్ లలో తన అత్యద్భుత ఫోటోగ్రఫీతో సోనీ ఫ్యాషన్ స్టూడియో పేరుతో చిరపరిచితమే. ఇప్పుడు అన్ని హంగులు సౌకర్యాలతో అత్యాధునిక కుట్టిస్ బేబీ స్టూడియోను హుస్సేన్ ఖాన్ మన ఖమ్మంలో మనకు అందుబాటులో తేవటం నిజంగా సంతోషదాయకమని అందరూ భావిస్తున్నారు.

# 13న టియుసిఐ మహాసభలను జయప్రదం చేయండి




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి సంఘటిత అ సంఘటిత రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న టియుసిఐ తన జిల్లా ప్రధాన మహాసభలను వైరా పట్టణంలో ఏప్రిల్ 13న జరుగుతుంది. ఈ మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు ఖమ్మం నగరంలో పారిశ్రామిక వాడలో ప్రదర్శన నిర్వహించడం జరిగిన అనంతరం టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినంక కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు పరిస్థితి ఉన్నది కార్మికులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫ్లమైంది అని వారన్నారు జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ దివాళి చేస్తున్న పరిస్థితి ఉన్నది గ్రానైట్ కార్మికులను ఆదుకోసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు ఈ జిల్లాలో అసంఘటితరంగాలు పనిచేస్తున్నకార్మికులు శ్రమ దోపిడి గురవుతున్న పరిస్థితి ఉన్నది కాంట్రాక్ట్ సిస్టం వల్ల కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న పరిస్థితి కొనసాగుతున్నది అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని ఈ మహాసభలో విస్తృతంగా చర్చించి భవిష్యత్తు కార్మికుల హక్కులు కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని వారన్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో టియుసిఐ నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ కే శ్రీనివాసులు కంకణాల శ్రీనివాస్ మరియు నాయకులు ఎన్ శ్రీను వెంకన్న తిరుపతయ్య రమేష్ నన్నే శ్రీను పాక లింగయ్య ఎల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నేడు (ఏప్రిల్ 11న) నిర్వహించు శ్రీ మహాత్మాజ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్యక్రమము అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 11న ఉదయం 9.00 గంటలకు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలాంకరణ, తదుపరి ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో చిత్రపటానికి పూలమాలాంకరణ నిర్వహించబడును. జిల్లాలోని బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ నిజాంపేట్ లోసన్న బియ్యం లబ్ధిదారులు సయ్యద్ సుల్తానా ఇంట్లో భోజనం చేసిన లిఖమ్మం మున్సిపల్ కార్పొ ంషన్ మేయర్ పునకొల్లు నిరజ,డిప్యూటీ మేయర్ పాతిమ జోహర్ స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి అనంతరం మేయర్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రేషన్ షాప్ లో సన్న బియ్యం ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మ న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముందు చూపుతో తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందని తెలియజేసారు .కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, డివిజన్ నాయకులు సమద్,గౌస్, శౌకత్,రషీద్,పర్వీన్, నజిమ, అసిమా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** కేంద్రం పెంచిన గ్యాస్ బండ ధరలను తగ్గించాలని సీపీఐ పాలేరు డివిజన్ నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలను నిరసిస్తూ గురువారం గ్యాస్ బండలతో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు అత్యవసరంగా మారిన గ్యాస్ ధర ను పెంచటం సిగ్గు చేటు అన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు అందించి పేదల పై మాత్రం భారం మోపుతున్నారని మండిపడ్డారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు వీరభద్రం, వీరయ్య, పి.వెంకన్న, యల్లయ్య. కె.భద్రమ్మ. వి.ఆనూష తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ సాగు ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)




భద్రత ఉంటుందని, 50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, అమెరికా వంటి దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని, హరిత విప్లవం తర్వాత దేశం ఆహార స్వాలంభన సాధించిందని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యంగా కూడా మన దేశం ఎదగాలని, మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, మన జనరేషన్ లో మాత్రం ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. మార్కెట్‌లో రైతులకు మంచి రేటు అందించాలని, రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, రైతు ఒత్తిడితో తన పంట అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వారం రోజులలో మామిడి పండ్ల అమ్మకం కోసం తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు పండ్లు అమ్ముకోవచ్చని అన్నారు. రాబోయే సంవత్సరంలో మార్కెటింగ్ సీజన్ సమయానికి జిల్లా మంత్రి వర్యులతో చర్చించి శాశ్వతంగా మామిడి పండ్ల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. మధ్యవర్తులను వీలైనంత మేరకు తగ్గిస్తూ అధిక లాభం రైతులకు చేకూరేలా కృషి చేస్తామని అన్నారు. రైతులకు అర్థమయ్యేలా వ్యవసాయ అధికారులు సూచనలు జారీ చేయాల్సి ఉంటుందని, ప్రతి నెలా జిల్లాలో రైతు సదస్సులు పొలాల్లో పెట్టుకోవాలని, బాగా పంటలు పండిస్తున్న రైతుల దగ్గరకు ఇతర రైతులను తీసుకుని వెళ్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సమావేశానికి సంబంధించి బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అధికారులు మామిడి సాగు, కోతలు, సస్యరక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, హార్టికల్చర్ జెడి బాబు, ఆపేడ మేనేజర్ నాయుడు, యూనివర్సిటీ డైరెక్టర్ కిరణ్, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హార్టికల్చర్ అధికారులు వేణు, నగేష్, విష్ణు, అపర్ణ, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలు పంపిణీ ప్రారంభించిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి

**సత్తుపల్లి, ఏప్రియల్ 10 (ప్రజా జ్యోతి) :** భద్రాద్రి సీతారాముల ముత్యాల తలంబ్రాలు కార్గో ద్వారా సత్తుపల్లి డిపోలో బుకింగ్ చేసుకున్న వారికి సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కార్యాలయంలో అందజేశారు. ఇటీవల కార్గో ద్వారా రూ..151 రూపాయలకు ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలు అందజేయబడును,అని ప్రచార నిర్వహించి బుకింగ్ చేయడం జరిగింది. బుకింగ్ చేసుకున్న వారికి గురువారం నుండి ఇంటి వద్దకు తలంబ్రాలు పంపించబడును అని సత్తుపల్లి డిపో మేనేజర్ తెలిపారు. అత్యధిక తలంబ్రాలు బుకింగ్ అవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా ధన్యవా దాలు తెలిపారు. ముత్యాల తలంబ్రాలు పంపిణీ కార్యక్రమంలో కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష,వి బి ఓ కిన్నెర ఆనంద రావు ,ఎడిసిలు తదితరులు పాల్గొన్నారు.



# డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత

**కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పురుగుమందులు ఎరువులు మరియు విత్తన డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఎరువు పురుగుమందుల విత్తనాల డీలర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం విక్రయాలు జరపాలని, నిబంధనలు అతిక్రమిస్తే అట్టి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ తెలిపారు. రానున్న వానాకాలానికి రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను అందించాలని ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయించినట్టు తెలిస్తే విత్తన చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీలర్లు ఎరువులు పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ విత్తనాలు



ఎరువులు పురుగు మందుల సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో ఆ డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి నెల విత్తన రిపోర్ట్ పురుగుమందుల రిపోర్ట్ ప్రతి నెల 5వ తేదీలోపు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వంశీ, సౌమ్య , ప్రియాంక మరియు మండలంలోని ఎరువుల,పురుగుమందుల, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధన్యజీవి మహ్మద్ రజబ్ ఆలీ

### ఘనంగా 29వ వర్ధంతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహ్మద్ రజబ్ధి ధన్యజీవి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మాజీ శాసన సభ్యులు, సిపిఐ నాయకులు మహ్మద్ రజబ్ అలీ 29వ -వర్ధంతి సందర్భంగా గురువారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రజబ్‌అలీ అలుపెరుగని పోరాటాలు సాగించారన్నారు. ఆరుసార్లు ఎంఎల్ఏగా గెలుపొంది ప్రజల పక్షాన గొంతుకగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజన్‌అలీ నాయకత్వం -వహించారన్నారు. చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి రజబ్ అలీ చేసిన కృషి మరువలేనిదన్నారు. గిరిజనుల పక్షపాతిగా నిలిచిన ఆయనను




లంబాడోళ్ల రాందాస్ గా పిలుచుకుంటారన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడున్నర సంవత్సరాలు జైలు జీవితాన్ని రజస్‌అలీ గడిపారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివారెడ్డి, సైదా, ఎస్ కె చానా, బోడా వీరన్న, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోరణాలతో అంకమ్మ జాతర ప్రారంభం..



**తల్లాడ, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల ప్రారంభమయ్యింది. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజ ప్రారంభంతో గ్రామంలో పెద్దలంతా ఆలయ ప్రాంగాణానికి చేరుకొని మంగళ తోరణాలతో,తోరణాలు కట్టారు, అనంతరం విగ్నేశ్వర పూజ, పుణ్యాహ వాచనం, అమ్మవారికి అభిషేకం, చీరే సారలతో మొక్కులు తీర్చుట, అమ్మ వార్లను ఊరేగింపుకు సిద్ధం చేయుట తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. తొలుత దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దొడ్డ చిన్న శ్రీనివాసరావు, పేరసాని నరసింహారావు, నున్నా వెంకటేశ్వరరావు,దిరిశాల వెంకటయ్య, శ్రీనివాసరావు, భూమా ప్రసాద్, యంగ్రాతి రామారావు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక నగరంలోని ఎస్ ఆర్.బి.జి. ఎన్.ఆర్ కళాశాల లో గల తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ టీ.ఎస్.కే.సి ఆధ్వర్యంలో బీ.కాం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మూడు రోజుల పాటు నిర్వహించిన టాస్క్ ట్రాలీ ట్రైనింగ్ గురువారం తో ముగిసినదని కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ 60మంది విద్యార్థులు శిక్షణలో పాల్గొని, జీఎస్టీ తదితర ఉద్యోగ నైపుణ్యం అంశాల్లో తర్ఫీదు పొందారని తెలిపారు.ట్రైనర్ తాళ్లూరి రామక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వెల్లడించారు.టీఎస్కేసి కోఆర్డినేటర్ శ్రీమతి ఎం.మాధవి మాట్లాడుతూ విద్యార్థులు సిలబస్ కి అతీతంగా నిర్వహించే ఇటువంటి ప్రత్యేక శిక్షణ లో పాల్గొనడం వలన ప్రత్యేక ఉద్యోగ అర్హతలను పొందుతారని తెలిపారు.కార్యక్రమంలో మెంటార్ ఈ.వేలాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు



# కేంద్రాలలో కాంటాలు శర వేగంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిలాఖాన్

**నేలకొండపల్లి, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు శర వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిలాఖాన్ అధికారులను ఆదేశించారు. మండలంలో గురువారం పర్యటించారు. అనంతరం మామిడి తోటలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కాంటాలను మరింత వేగం పెంచుతామని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కేంద్రాలకు సరిపడ గన్నీ సంచులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు నష్టం, కష్టం జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. మిల్లర్లు తరుగు తీస్తే సహించమని హెచ్చరించారు. రైతులు ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చిన 24 గంటలలో కాంటాలు వేయటం... ఆపై రవాణా ను కూడ యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మిల్లర్లు ఇబ్బంది పెడితే తమకు సమాచారం ఇవ్వాలని..లేని పక్షంలో నేరుగా వచ్చి కలిసి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకూడదని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకుని బోనస్ ను పొందాలని సూచించారు. తమ కు చెందిన పట్టాదారు భూమిని అసలు భూమి లేని ఎన్ఆర్ఎ కి ఖాతాలోకి వెక్కించారని నేలకొండపల్లి కి చెందిన పిట్టల వెంకన్న ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారి కి భూములు ఇచ్చిన రైతుల పంట కాలువల వద్ద బ్రిడ్జిలు వేయకుండా అడ్డుకుంటున్నారని రైతు బాజా నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. వీటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఫుట్ పాత్ల వద్ద దుకాణాలను ఏర్పాటు చేసిన వారికి నోటీసులు ఇచ్చి... మారకపోతే జరిమానాలు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వ్యవసాయ శాఖ ఏడీఏ బీ.సరిత, తహశీల్దార్ జె.మానిక్రావ్, ఎంపీడీవో యం.యర్రయ్య. ఏవో యం.రాధ, మండల పంచాయతీ అధికారి శివ. బోదులబండ చైర్మన్ అనంతు కాశయ్య, సొసైటీ సీఈవో అయినపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు సరఫరా చేయాలి

## ప్రగతిశీల మహిళా సంఘం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రేషన్ షాపుల్లో సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసరాల సరుకులు సరపరా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీదేవి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా పి ఓ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి మాట్లాడుతూ ప్రజల ఆందోళన మేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులలో సన్న బియ్యం అర్హులైన పేద ప్రజలకు ఇవ్వడం అభినందనీయం . ఒక్క సన్నబియ్యంమే కాకుండా 12 రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా అందజేయాలని అనేక పర్యాయములు కోరినప్పటికీ ఒక సన్న బియ్యం మాత్రమే ఇవ్వడం సరికాదు. ప్రజల నిత్యావసర వస్తువులైన చక్కెర, గోధుమలు, పప్పు,నూనె ఉప్పు ,కారం, పసుపు, చింతపండు తదితర12 రకాల వస్తువులు ఇవ్వడం లేదు.. అలాగే గత పది సంవత్సరాల కాలం నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదు .అనేక మంది అర్హులైన పేద ప్రజలు రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో అనేకమంది ప్రజలు నిత్యవసరాలను బయటి మార్కెట్ లో కొనుగోలు శక్తి లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పేద లందరికీ అందుబాటులో ఉండేటట్టుగా 12రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సప్లై చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది .కనుక ఈ 12 రకాల నిత్యావసర వస్తువులను తప్పనిసరిగా ప్రజలందరికీ సప్లై చేయాలని, అలాగే ఇప్పటివరకు రేషన్ కార్డు లేకుండా ఉన్న కుటుంబాల వారికి తప్పనిసరిగా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షులు టిరూన్నీ ,సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ,అంజలి, సుజాత ,అరుణ తదితరులు జిల్లా ప్రతినిధి బృందంలో పాల్గొన్నారు.




# చంద్రుపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

**కల్లూరు, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న ధాన్యానికి బోనస్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కల్లూరు మండలం రైతులకు బోనస్ ఎక్కువగా అందిందని మళ్లీ ఇప్పుడు కూడా సన్న ధాన్యానికికి బోనస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఎం ఏ ఓ రూప ఏఓ శిరీష కల్లూరుమార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు చెన్నూర్ సొసైటీ సీఈఓ మురళి చంద్రుపట్ల గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ చెన్నూరు సొసైటీ డైరెక్టర్లు పరిగెడుపు వెంకటేశ్వర్లు, కాటంనేని వెంకటేశ్వరరావు,జక్కంపూడి కిషోర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు,చంద్రుపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయ కులు మరియు గ్రామ రైతులు కాటంనేని బాబురావు,తూము నరసిం హారావు, రాయి నాగేశ్వరరావు,ఆముదాల శ్రీను వల్లపునేని అప్పారావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు,కోలా సత్యం, నెల్లూరు జగదీష్,దుగ్గిరాల సీతారాములు, పరిగడుపు బాబురావు,బర్రె భారతిరాజా, జినుగు విజయ దాస్, గోస్ అంజయ్య,కోమటి సాయి,పరిగడుపు మహేష్, పరిగడుపు వెంకటేశ్వర్లు (ఖాతా మేస్త్రి) ఉబ్బల్ రాంబాబు,నాగరాజు కోమటి వెంకటనా రాయణ, చప్పిడి నారాయణరావు, చప్పిడి నరసింహారావు,గోపాలరావు,చీపు శీను,లింగన బోయిన శీను, లింగనబోయిన వెంకట నారాయణ, పైళ్ల పుల్లారావు, నాగేశ్వరావు, చిరంజీవి,వలరాజు,గ్రామ రైతులు, మధ్యబోయిన సత్యం బొట్టు నరసింహారావు, దొడ్డపునేని వెంకటేశ్వరరావు,కుక్క వెంకటేశ్వర్లు,దొడ్డపునేని రవి, వల్లభనేని శీను,గొల్లమందల ప్రసాద్,వల్లపునేని రవి,కొమ్మినేని రాము తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీలో ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, ఏప్రిల్ ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మాదాసు ఆదాం కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఈ నెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ సభ ను జయప్రదం చేసేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాలలో అభివృద్ధి లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. ప్రజలంతా కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. ఎల్కతుర్తి సభ కు ప్రతీ ఇంటి నుంచి కదలిరావాలని సూచించారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది... ప్రస్తుతం ప్రభుత్వం పాలన ఎలా ఉంది అనే విషయం ను ప్రజలకు క్షేత్ర స్థాయి లో వివరించాలని సూచించారు. రజతోత్సవలకు సంబంధించిన ప్రచారం విస్తృత్తంగా చేపట్టాలని సూచించారు.

# నేడు విద్యుత్ అంతరానికి సహకరించగలరు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యుత్ వినియోగదారులకు తెలియచేయుమనవి ఏమనగా నేడు బురాన్ పురం సబ్ స్టేషన్ లో గల రామాలయం ఫీడర్ సమయం09:00 గంటల నుండి 11:00గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలదు విద్యుత్ అంతరాయం కలిగి ఏరియా: మామిళ్లగూడెం, రామాలయం సెంటర్ , గాయత్రి భవన్, శ్రీ కన్వెన్షన్ హాల్ ,వెజిటేబుల్ మార్కెట్ ,డిఆర్డిఓ ఆఫీస్, ఏరియా కావున దయచేసి వినియోగదారులు సహకరించగలరు.

# తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ అత్యవసర సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** ఖమ్మం టీటీడీసీ నందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో టీఎన్జీవో ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు గుంటుపల్లి శ్రీనివాస్ కొణిదల శ్రీనివాస్ టిఆర్ఈఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుంబూరి సునీల్ రెడ్డి దొడ్డ పుల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.బిక్కు వీఆర్ఏల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ అజీజ్, పులుసూ వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్ జిల్లాలోని మాజీ వీఆర్వో, వీఆర్ఏ ఏ లు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి జి.ఓ.యం.యస్. నెం. 129లోని పలు అంశాలను సవరణ చేయుట గురించి విన్నపము. మేము తెలంగాణ వి.ఆర్.ఓ.ల జాయింట్ యాక్షన్ కమిటి, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రామ పరిపాలనను బలోపేతం చేయడంలో రైతాంగానికి సత్వర సేవలు అందించడంలో గొప్ప ముందడుగు. రాష్ట్ర వ్యాప్తంగా రద్దైన వి.ఆర్.ఓ/వి. ఆర్. ఏ 'లుగా అపార అనుభవము కలిగిన వి.ఆర్.ఓ./వి. ఆర్. ఏ లను జి.పి.ఓ.లుగా నియమించడానికి జి'ఓ.యం.యస్ నెం. 41 ద్వారా 10951 జి.పి.ఓ.లుగా నియమించానికి గ్రామ పాలన ఆఫీసర్స్ పోస్టులను మంజూరి చేసినందుకు, అదే విధంగా ఇతర శాఖలకు బదిలీ చేయబడిన వి.ఆర్.ఓ.లను రెవెన్యూ శాఖలోకి తీసుకోవడానికి జి.ఓ.యం.యస్. నెం. 129, తేది. 29.03.2025 జారీచేసినందుకు ముఖ్యమంత్రి కి మరియు రెవెన్యూ శాఖమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, కానీ జారీచేయబడిన జి.ఓ.యం.యస్ నెం. 129, తేది. 29.03.2025 నందు కొన్ని అంశములు చేర్చుట విస్మరించినారు. అవి ఈ క్రింది విధముగా ఉన్నవి. జి.ఓ.నెం. 129లోని పేరా నెం.3(1) జి.పి.ఓ.ల విద్యార్హతను ఇంటర్మీడియట్ నిర్ధారించారూ. దీని వలన పదో తరగతి విద్యార్హత కలిగి దాదాపు 24,18,12, సంవత్సరాలు వి.ఆర్.ఓ.లుగా పనిచేసి అనుభవము కలిగిన వారికి ఎంతో అన్యాయం జరుగుచున్నది. కావున గత సర్వీసు మరియు అనుభవం పరిగణలోకి తీసుకుని వి.ఆర్.ఓ.లుగా పనిచేసిన వారిని జి.పి.ఓ.గా నియమించబడటానికి కనీస విద్యార్హత 10వ తరగతికి కుదించాలి.జి.ఓ. నెం. 129లోని పేరా నెం. 3(4) లో జి.పి.ఓ.గా నియమించబడటానికి పూర్వ వి.ఆర్.లకు స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తామని నిబంధన విదించారు. కానీ, వి.ఆర్.ఓ.లు ఇప్పటికీ గ్రామ స్థాయి.అధికారిగా పనిచేసి అనుభవము ఉన్న కారణంగా వి.ఆర్.ఓ. మరియు జి.పి.ఓ. పోస్టులు ఒకేస్థాయి పోస్టులు. కనుక స్క్రీనింగ్ టెస్టు నిర్వహించే నిబంధన మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. కావున ఎలాంటి స్క్రీనింగ్ టెస్టు లేదా పరీక్ష నిర్వహించకుండా రెవెన్యూ శాఖకు తిరిగి రావడానికి ఆసక్తి కలిగి ఉన్న ప్రతీ పూర్వ వి.ఆర్.ఓ.ను జి.పి.ఓ.గా నియమించాలి. జి.ఓ.నెం. 129లోని పేరా నెం (4సి)లో పూర్వ వి.ఆర్.ఓ.లు గతంలో ఉన్న సర్వీసును రెవెన్యూ శాఖలో సీనియారిటీ గురించి పరిగణించబోమని నిబంధన విధించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ఇప్పటికీ వి.ఆర్.ఓలము చాలా నష్ట పోయాము. వి.ఆరేఓ.లు వేరే శాఖలోనికి వి.ఆర్.ఓ.ల ప్రమేయం లేకుండా కేవలం ప్రభుత్వ ఆసక్తి వలన పంపడం జరిగింది. కాబట్టి రెవెన్యూ శాఖలో సీనియారిటీకి వి.ఆర్.ఓ.ల గత సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి. గతంలో వి.ఆర్.ఓ.లకు జి.ఓ.యం.యస్ నెం. 514 తేది. 13.08.2012 ప్రకారం సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి పొందడానికి 40% సీనియర్ అసిస్టెంట్ పోస్టులను వి.ఆర్.ఓ.ల ద్వారా భర్తీ చేసేవారు. కానీ పైన తెలిపిన జి.ఓ.యం.యస్.నెం. 129 నందు పదోన్నతుల ప్రస్తావన లేదు. కావున పదోన్నతులకు సంబందించిన అంశాలు కూడా ఈ జి.ఓ.లో చేర్చగలరు. ఇతర శాఖలలోనే కొనసాగాలనుకుంట్ను పూర్వ వి. ఆర్. ఓ.లకు. వారు పనిచేస్తున్న శాఖలలో సర్వీసు మరియు సీనియారిటీ భద్రత కల్పించాలి.వీఆర్వో లు చనిపోయిన వారసులు కు గతంలో తిరిగి వీఆర్వో గా నియమించేవారు. వాళ్ళను ప్రస్తుతం ఇతర శాఖలలో సర్దు బాటు చేసియున్నాను, వీఆర్వో, వీఆర్ఏ మరణించిన వాళ్ళ కుటుంబ లకు తిరిగి రెవిన్యూ శాఖ లో కి తీసుకోవాలి. వీరితో పాటు 61సం నిండిన వీఆర్ఏ వారసులు కు నేటి వరకు పోస్టింగ్ ఇవ్వలేదు అర్హత కలిగిన వాళ్ళను రెవెన్యూ శాఖలో తీసుకోని కోరనైనది. గత పాలకుల అనాలోచిత చర్యల ఫలితంగా గత 5 సంవత్సరాల నుండి వి.ఆర్.ఓ.లు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున 2007వ సంవత్సరములో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామ రెవెన్యూ వ్యవస్థ మాదిరిగా యదావిధిగా తీసుకువచ్చి ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టిన ప్రతీ సంక్షేమ పథకాన్ని గడపగడపకు తీసుకువెళ్ళి ప్రచారంతోపాటు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో చురుకైన పాలన మరియు బాధ్యత జి.పి.ఓ.లపైన ఉన్నందున గ్రామ పాలనలో అనుభవజ్ఞులైన మాజీ వి.ఆర్.ఓ./వి. ఆర్. ఏ లను నియమించి వారి ఉద్యోగ హక్కులను కాపాడి న్యాయం చేయుటకు పైన తెలిపిన విధంగా జి.ఓ. సవరణ చేయగలరని మనవి. ౧=జుూూ% జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి గారు మాట్లాడుతూ "ఇప్పుడు ఇచ్చినటువంటి 129 జిఓ లోపం భూఇష్టంగా ఉన్నది.అనుభవం ఉన్న %ూజ% వీఆర్వో లను కూడా తీసుకోవాలి.గతం లో రెవిన్యూ లో వీఆర్వో గా చేసినటువంటి సర్వీస్ ని కలిపి ఇవ్వాలి. ఇందుకోసం ట్రెసా కూడా మద్దతుగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం"అని తెలిపారు. అదేవిధంగా, టీఎన్జీవోజిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ"జి ఓ 129 ద్వారా పూర్వ వీఆర్వో లకు అన్యాయం జరుగుతుంది. సర్వీస్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు, ఆ హక్కును కాపాడటం లో టీఎన్జీవో సంఘం ముందుంటుంది. ఈ విషయం ను రెవిన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశ గా ప్రయత్నం చేస్తాం" అని తెలియజేశారు. అదేవిధంగా,ఖమ్మం టీవీఆర్ఓ జేఏసీ, చైర్మన్ షేక్. నాగుల్ మీరా మాట్లాడుతూ "గత ప్రభుత్వంజి ఓ 121 ద్వారా అర్ధరాత్రి వీఆర్వో లను వివిధ శాఖ లకు కేటాయించి అన్యాయం చేసింది. మళ్ళీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం జి ఓ. 129 ద్వారా గత సర్వీస్ ను జీరో గా ప్రకటించటం బాధాకరం. కావున జి ఓ 129 లో సవరణ జరిగే పోరాటం చేస్తాం "అని తెలియజేశారు. అదేవిధంగా రీ- డిప్లాయిడ్ వీ ఆర్ ఓ అసోసియేషన్ -తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగుమూరి బాలకృష్ణ మాట్లాడుతు జి ఓ. 129కు సవరణ చేస్తూ, ఎస్ ఎస్ సి చదువు కున్న వీఆర్వో లను కూడా జీపీఓ గా తీసుకోవాలి. గతం లో రెవిన్యూ లో పనిచేసిన సర్వీస్ ను పరిగణలోకి తీసుకోవాలి,లేనిపక్షంలో జీపీఓ గా ఏ ఒక్క వీఆర్వో ఆప్షన్ ఇవ్వడానికి సిద్ధంగా లేరు "అని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర %ు%జిల్లా పూర్వ వీఆర్వో నాయకులు మన్నే గురుమూర్తి, లవన్ సుధీర్, శీలం వెంకటేశ్వర్లు రామిశెట్టి శేఖర్, శ్రీనివాస్, షేక్ మస్తాన్ సాహెబ్,వీరభద్రం, చంద్రశేఖర్, కోటయ్య, కేశ్య, దయాకర్ రెడ్డి, సత్యవతి, అనసూర్య, వసంత బాయి, బుల్లెమ్మా, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువుకు సాయం చేసిన స్ఫూర్తి ఫౌండేషన్



**కల్లూరు, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** పేరువంచ గ్రామానికి చెందిన మద్రెల నాగ స్నేహిత వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల యందు మూడవ సంవత్సరం చదువుతు%శీ%ది.తండ్రి వెంకటేశ్వరావు ఫోటోగ్రాఫర్ తల్లి గృహిణి.పేదరికంలో ఇద్దరు పిల్లల్ని చదివించటం,హాస్టల్ ఫీజు కట్టడం చాలా కష్టంగా మారింది.ఇల్లు గడవటం కూడా ఇబ్బందిగా ఉంది, ఇటువంటి సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుని సంప్రదించారు.ఇదే విషయాన్ని గురించి రామారావు ఫౌండేషన్ దాథలకు వివరించారు. వెంటనే వారు స్పందించి విద్యార్థికి అయ్యే ఫీజులు రూ. 62000/- చెక్ ను విద్యార్థిని కి అందించారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు విద్యార్థి కుటుంబికులు, బంధువులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## సేంద్రియ ఎరువుతో పండించిన చెరుకు దుకాణం ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గురువారం 44వ డివిజన్ లో ఆర్డీవో ఆఫీస్ ప్రక్కన గల రైతు బజారు ప్రక్కన ప్రముఖ సేంద్రీయ రైతు కోయ చలక రామారావు చే నిర్మించబడిన సేంద్రీయ చెరుకు రసం దుకాణాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ఆలీ మ్ 44వ డివిజన్ కార్పొరేటర్ విజయ వెంకటరమణ ప్రముఖ రాష్ట్ర రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్ రావు ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న అధిక వేడి వాతావరణంలో సేంద్రీయ చెరుకురసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అని అన్నారు అలాగే ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తుందని తెలియజే శారు ఈకార్యక్రమములో నగర ప్రముఖులు రైతులు పాల్గొన్నారు.



# భద్రాద్రి బ్యాంక్ ఇరవై మూడువ శాఖ ప్రారంభోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జమ్మికుంట... భద్రాద్రి బ్యాంక్ 23 వ శాఖ ను నేడు కరీంనగర్ జిల్లా జమ్మికుంట కొండూరు కాంప్లెక్స్ నందు... చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు..స్ట్రాంగ్ రూమ్ ను డాక్టర్ ఎం. రాము జనరల్ సర్జన్ .. క్యాష్ కౌంటర్ జాయింట్ రిజిస్టర్ మరియు జిల్లా సహకార అధికారి సముద్రాల రామానుజ చార్య పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంచెల అంచెల గా ఒక్క శాఖ తో ప్రారంభం అయ్యి గురువారం 23 వ శాఖను ప్రారంభించా మని..70 వేల మంది ఖాతా దారులు ఉన్నారని..బ్యాంక్ సుమారు 1000 కోట్ల టర్నోవర్ కలిగివుంది అని....కష్టమర్ల కు గృహ వ్యాపార చిన్న తరహా పరిశ్రమలు.. ఎడ్యుకేషన్,అన్ని రకాల లోన్స్ ఇస్తామని...బ్యాంక్ అన్ని రకాల సేవలను ప్రజలకు అందిస్తుంది అని చైర్మన్ తెలిపారు...ఈ కార్యక్రమం లో బ్యాంక్ సీఈవో దాసరి వేణుగోపాల్ డి జి ఎం ఎల్ వి ఎస్ ప్రసాద్. వైస్ చైర్మన్ లు సన్నే ఉదయ్ ప్రతాప్..వేముల పల్లి వెంకటేశ్వరావు..బ్యాంక్ డైరెక్టర్స్ మరియు మేనేజర్ లు.. జమ్మికుంట పట్టణ ప్రముకులు పాల్గొన్నారు.



## మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్, 10 ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండల కేంద్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం విజ్ఞప్తి చేసింది ప్రధానంగా మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఐటిఐ కాలేజ్ ని ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, మాత శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేసి హాస్పిటల్లో సమస్యలను పరిష్కరించాలని, ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ కు, ఆగిపోయిన షాదీఖానా పనులను పూర్తి చేయాలని, భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా కల్లెల కుంటకు లింకు కాలువ ఏర్పాటు చేసి చెరువు నింపాలని 254 సర్వే నెంబర్ భూముల్లో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లలో విద్యుత్ స్తంభాలు, రోడ్లు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్లాట్లు కేటాయించాలని, ఎస్సీ గురుకుల హాస్టల్ కు సొంత భవనం ఏర్పాటు చేయాలని, శిథిలావస్థలో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ రిపేరు చేయాలని, మండల కేంద్రంలో సంతకు సొంత స్థలం ఏర్పాటు చేయాలని, ఈ యొక్క సమస్యలతో కూడిన మెమోరాన్ని మంత్రికి సిపిఎం ప్రతినిధి బృందం ఇవ్వటం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ యొక్క సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుంటానని నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు పబ్లిక్ టాయిలెట్ రెండు రోజుల్లో ముగ్గు పోయాలని అధికారులు ఆదేశించారు. సమస్యలు పరిష్కారం కోసం మంత్రిగారు చొరవ చూపాలని మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్, కొమ్ము నాగేశ్వరరావు, దొండ వెంకన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, సోమపువ్వు రాము, పోలిబోయిన ముత్తయ్య, కొలిచలం స్వామి, వల్లపు కోటయ్య, పి ముత్తయ్య, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఆటో పల్టీ : 8 మంది కూలీలకు తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టి కూలీలకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బుద్ధారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మిర్చి తోటలు వేరేందుకు ఏపీ కి వెళ్తున్నారు. రోజు మాదిరిగానే గురువారం కూడ గ్రామానికి చెందిన ఆటోలో మొత్తం 10 మంది కూలీలు ఏపీ లోని కన్నెవీడు గ్రామానికీ మిర్చి తోట వేరేందుకు వెళ్తున్నారు. మార్గమధ్యలో మల్లారం గ్రామంలో రహదారుల వెంట ఆరబెట్టిన ధాన్యం కు అడ్డంగా ఏర్పాటు చేసిన రాయి ని ప్రమాదవశాత్తు -ఆటో ఎక్కింది. దీంతో ఆటో పల్టీకొట్టటంతో అందులో ఉన్న కూలీలకు తీవ్ర గాయాలైయ్యాయి. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నర్సింహారెడ్డి, రెంటాల వెంకటమ్మ, సీతారాములు, భూలక్ష్మి, నాంపల్లి సైదమ్మ, షేక్ సైదాబీ, నాంపల్లి లక్ష్మి లతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలైయ్యాయి. ఆటో పల్టీకొట్టటంతో కూలీలు ఆరుపులు, కేకలతో చుట్టు పక్కల వారు వచ్చి ఆటో ను పక్కకు పెట్టి కూలీలను బయటకు తీశారు. ప్రమాద ఘటనా స్థలం వద్ద అర్తనాధాలు, మిన్నింటాయి. కాల్లు, చేతులు, తలకు ఇలా తీవ్రంగా దెబ్బలు తగిలాయి. వీరిని ఖమ్మం హస్పిటల్ కు తరలించారు.

# రైతులు నేరుగా మామిడి కాయలు అమ్ముకునేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మధ్యవర్తులు, దళారులకు వ్యాపార ప్రాంగణంలో అవకాశం ఇవ్వకూడదు**

**అర్గానిక్ మామిడి కాయలు అమ్మే రైతులకు, కొనుగోలుదారుడికి లాభం వచ్చే విధంగా చర్యలు**

**మామిడి సీజన్ రోటరీనగర్ వ్యాపార ప్రాగణంలో మార్కెట్ మార్కెట్ ఏర్పాటు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మామిడి సీజన్ కోసం రైతులు తాము పండించిన నాణ్యమైన ఆర్గానిక్ మామడి కాయలను నేరుగా రైతు మార్కెట్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక రోటరీనగర్ వ్యాపార ప్రాగణం పరిశీలించారు. మామిడి సీజన్ కోసం తాత్కాలిక మామిడి మార్కెట్ ఏర్పాటు కు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న మార్కెట్ ను ఆర్గానిక్ మామిడి పండ్లు విక్రయం కోసం ప్లాట్ ఫాంకు, మార్కెట్ కు ప్లెయింటింగ్ వేసి వారం రోజులోపు అందుబాటులోకి వచ్చే విధంగా పనులు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మామిడి కాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని తాత్కాలికంగా ఆర్గానిక్ మామిడి మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు, మధ్యవర్తులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఆదాయం మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా పండ్లు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా మార్కెట్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు తాజా నాణ్యమైన పండ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సహకార అధికారి గంగాధర్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 13న జరిగే నెల నెలా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎన్జీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపు**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** ఈనెల 13వ తేదీన ఆదివారం నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 28వ నెల నెలా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్.జి.ఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఎటుకూరి రామారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్), డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్ రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు, మూడు రోజులు ముందుగానే చేయించుకుని రిపోర్టులు తీసుకొని వైద్య శిబిరానికి రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని గత 27 నెలలుగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జల్లేపల్లి, వెదుళ్ళ చెరువు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి, వెదుళ్ళ చెరువు గ్రామాలలో గురువారం పిఎసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వేసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ. సెక్రటరీ మందపాటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ రైతు సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా కోరినారు ఎవరు కూడా నిరాశ చెందవద్దని ప్రతి ఒక్క రైతు పండించిన ప్రతి గింజను కూడా కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర ప్రకారం చెల్లిస్తామని, గవర్నమెంట్ నిర్ణయం ప్రకారం వారికి బోనస్ కూడా అందిస్తామని, ఈ సందర్భంగా తెలియజేసినారు రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా మీ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి సీరియల్ రాపిచ్చుకొని సీరియల్ ప్రకారం కాటా వేపించుకొని అమ్ముకోవాల్సిందిగా కోరినారు దళారుల వద్దకు వెళ్లి మోసపోకుండా గవర్నమెంట్ నిర్ణయించిన మద్దతు ధరకు రైతులు అమ్ముకొని లాభపడాలని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ సిబ్బంది, రైతులు పోట్ల కిరణ్, నాగండ్ల ఉపేందర్, ఇండ్ల రవి, తేజవత్ రమేష్, చిప్పరపల్లి రమేష్, దువ్వ రాజబాబు, పోట్ల ఉపేందర్, భూక్య బాల్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**చిత్తశుద్ధితో పేదలకు సంక్షేమం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం**

**56 మంది లబ్దిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయపాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని, దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో వేసవి కాలంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే రాష్ట్రంలో ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్. రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్ట పోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, పి ఆర్ జె ఈ ప్రఫుల్ల కుమార్, ఏడి సరిత, ఏవో నా రెడ్డి సీతారాంరెడ్డి, ఏపీవో నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ కన్వీనర్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మదనపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల ప్రతాప్, మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్, చిప్పరపల్లి మిరియాల విక్రమ్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్, ఇస్లావత్ గడ్డం రవి, ఇస్లావత్ రాజా, ఇస్లాం నగేష్, దేవ్ సింగ్, బిక్కు, దేవళ్ళ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ , భూక్య పాండు, సిమ్లా నాయక్, కట్కూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీని టీబి రహిత గ్రామ పంచాయతీగా మార్చడమే లక్ష్యం



**కల్లూరు, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. నవ్యకాంత్ సహకారంతో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల తూర్పు లోకారం గ్రామ పంచాయతీలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి,టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కళ్ళే నమూనాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ నోడల్ అధికారి రామారావు మాట్లాడుతూ కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి పంచాయతీని టీ.బి. ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్, ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్,వైద్య సిబ్బంది సహకారంతో పనిచేస్తున్నామని తెలియజేశారు.అలాగే తూర్పు లోకారం గ్రామపంచాయతీని టీబీ ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం కృషి చేస్తున్నామని,అందుకు ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండి,టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని,టీబీ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు,తీసుకోవాల్సిన పౌష్టిక ఆహార%శీ% గురించి వివరించారు. టీబీ వ్యాధి అంటరాని వ్యాధి కాదని అంటువ్యాధి మాత్రమేనని, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నోటికి కర్చీఫ్ అడ్డుపెట్టుకోవడం వల్ల టీబీ వ్యాధి పక్కవారికి వ్యాపించదు అని తెలియజేశారు. టీబీ వ్యాధికి సంబంధించిన మందులు,పరీక్షలు పూర్తి ఉచితంగా ప్రభుత్వ%శీ% అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ టీ.వీ సత్యనారాయణ,ఏఎన్ఎం విజయలక్ష్మి నిర్మల,ఆశా కార్యకర్తలు జమలమ్మ రాణి, లక్ష్మి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బంధన్ బ్యాంక్ ఏజెంట్ కు ఆర్థిక సహాయం

**తిరుమలాయపాలెం: ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** మరిపెడ బంగ్లా బంధన్ బ్యాంక్ ఏజెంట్ కారం వినోద్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం తగలడం వల్ల ఆర్థిక సహాయం కోరడంతో బంధన్ బ్యాంక్ "పూజ గ్రూప్ " తరపున తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామానికి చెందిన సుంకి కళ్యాణి 6000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

